RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:40 | సోమవారం ,సెప్టెంబర్ 1 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00



**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136





# అబద్ధపు వ్యాఖ్యలతో హరీశ్‌రావు

# సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో వేడివేడి చర్చ.
- ఉమాభారతి లేఖలో ప్రాణహిత-చేవెళ్లకు నీళ్లు అందుబాటులో ఉన్నాయని సీఎం రేవంత్ చదివి వినిపించారు.
- బీఆర్ఎస్ దురాశ, దోపిడీతో మళ్లీ విచారణ కోరిందని ఆరోపణ.
- హరీశ్‌రావు అధికారులను తప్పుదోవ పట్టించారని కమిషన్ నివేదికలో ప్రస్తావన.
- హరీశ్‌రావు పదే పదే తప్పుడు సమాచారం చెబుతున్నారని సీఎం వ్యాఖ్య.
- ప్రజల సొమ్ము రూ.1 లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపణ.
- కేసీఆర్ నిజాం కంటే శ్రీమంతుడు కావాలని చూశారని రేవంత్ వ్యంగ్యం.
- మేడిగడ్డ వద్దే కట్టాలని నిర్ణయం కేసీఆర్-హరీశ్‌రావుదే అని ఆరోపణ.
- ఉమాభారతి లేఖలో 3వ పేజీ చదవకుండా సభను తప్పుదోవ పట్టించారని హరీశ్‌రావు ప్రతివాదం.

హైదరాబాద్:
అబద్ధపు వ్యాఖ్యలతో మాజీ మంత్రి హరీశ్‌రావు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీలో వాడీవేడీగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు వ్యాఖ్యలపై సీఎం స్పందించారు. ప్రాణహిత-చేవెళ్లలో నీళ్లు అందుబాటులో ఉన్నాయని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారని గుర్తు చేశారు. 2015లో కేంద్ర మంత్రి తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖను సభలో చదివి వినిపించారు. “ హైడ్రాలజీ క్లియరెన్స్ ఉందని, ప్రాణహిత-చేవెళ్ల కట్టుకోవచ్చని ఆనాడు ఉమాభారతి లేఖలో పేర్కొన్నారు. కానీ, దురాశ, దోపిడీతో మళ్లీ విచారణ చేయాలని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కోరింది. కేంద్ర రాసిన లేఖను మళ్లీ పరిశీలించాలని అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను కోరారు.




# తెదేపాలో ఉన్నందుకు గర్విస్తున్నా: మంత్రి అనిత



**తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు తాను గర్వపడుతున్నానని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు.**

అనకాపల్లి పట్టణం: తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు తాను గర్వపడుతున్నానని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లిలో మృతి చెందిన ఇద్దరు పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు చొప్పున ఇన్సూరెన్స్ నగదు చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కోటి సభ్యత్వాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకి ఇంత అధిక సంఖ్యలో సభ్యత్వాలు లేవన్నారు.
పార్టీలో కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీలో ఉండటం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని వివరించారు. అనంతరం 21 మందికి రూ.45 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి ని ఆదుకునేందుకు సినీ పరిశ్రమ ముందుకు రావాలి: విజయశాంతి

కామారెడ్డి పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోందన్నారు ఎమ్మెల్సీ విజయశాంతి. ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ తో కలిసి కామారెడ్డిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు విజయశాంతి . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. ప్రజల పరిస్థితిని చూస్తే బాధేస్తోందన్నారు. కామారెడ్డిని ఆదుకునేందుకు సినీ పరిశ్రమ ముందుకు వచ్చి సాయం చేయాలన్నారు.మానవత్వంతో తమ ప్రభుత్వం బాధితులను ఆదుకుంటుందన్నారు విజయశాంతి.



# ఆదిలాబాద్ లో నకిలీ డిటర్జెంట్ దందా..నలుగురి అరెస్ట్

ఆదిలాబాద్:
ఆదిలాబాద్ జిల్లాలో నకిలీ డిటర్జెంట్ దందా సాగుతోంది. ఆదివారం(ఆగస్టు31) బొలేరో వాహనంలో తరలిస్తున్న15 క్వింటాళ్ల నికిలీ డిటర్జెంట్ ను పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని అమరావతి నుంచి ఆదిలాబాద్ కు ఈ నకిలీ డిటర్జెంట్ ను బొలెరో వాహనంలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నకిలీ డిటర్జెంట్ తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. బొలెరే వాహనాన్ని సీజ్ చేశారు.నకిలీ డిటర్జెంట్ పట్టుకున్న తర్వాత మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు ఆదిలాబాద్ డిఎస్పీ జీవన రెడ్డి చెప్పారు. నకిలీ వస్తువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రి నారా లోకేశ్‌కు అరుదైన గౌరవం




## చిన్న వెంకన్న ఆలయంలో కార్యనిర్వహణాధికారి

# నిర్లక్ష్య ధోరణి?



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ ఆగస్టు 31ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం సి.ర్.ఓ ఆఫీసులో ఎం.ఆర్ పుస్తకలలో పేజీలు చింపిన విషయాన్ని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, ఈ విషయంపై దేవస్థానం కార్య నిర్వహణాధికారిని విచారణ కోరగా వారు సహాయక కార్యనిర్వాహణాధికారిని విచారణ అధికారిగా నియమించామని తెలియపరచడం జరిగింది, అసలు దేవస్థానంలో ఇన్ని దొంగతనాలు దోపిడీలు జరుగుతున్న చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న దేవస్థానం కార్య నిర్వహణాధికారి, దేవస్థానం అధికారుల మీద ఇన్ని ఆరోపణలు వినపడుతున్న పట్టించుకోకుండా రోజులు గడుపుతూ కాలయాపన చేస్తున్న ఆలయ కార్యనిర్వాణాధికారి, దేవాలయంలో ఇన్ని జరుగుతున్నా వాటి అన్నిటినీ వెనకాల నుండి ఒక అర్చకుడు (దేవాలయ దిశ నిర్దేశకుడు) నడిపిస్తున్నాడని మరికొన్ని ఆరోపణలు, తాజాగా వెలుగులోకి వచ్చిన విషయం సి ఆర్ ఓ ఆఫీసులో ఎం ఆర్ పుస్తకాలలో పేజీలు చింపిన విషయంపై అక్కడ పనిచేసే సిబ్బందిపై దేవాలయం ఉన్నతాధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు పెట్టకపోవడం, కొంతమంది అధికారులు మాకు లక్షల రూపాయలు కమిషన్ ఇవ్వాలని ఒత్తిడి చేసినందుకు సి ఆర్ ఓ ఆఫీస్ సిబ్బంది ఇటువంటి వాటికి పాల్పడ్డారని మరికొన్ని ఆరోపణలు, ఏదేమైనా సరే విచారణ పేరుతో కాలయాపన చేస్తున్న ఆలయ కార్యనిర్వహణా ధికారి, గతంలో ఇదే ఆలయంలో పని చేసిన కార్యనిర్మాహణాధికారి వి. త్రినాధరావు 200 రూపాయల టికెట్లు అవకతవకల విషయంలో చిలుకూరి పవన్ పై మరియు స్వామివారి కట్న కానుకుల చదివింపుల అవకతవకల్లో కోటగిరి హరిశ్చంద్రప్రసాద్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి వారిని సస్పెండ్ చేసి పేజి 2లో ▶

## 650 పేజీల కమిషన్ రిపోర్టుపై..

# ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తా: హరీష్ రావు

- కమిషన్ రిపోర్టుపై రూల్స్ పాటించలేదు..అందుకే కోర్టుకు వెళ్లాం:హరీష్ రావు
- కాళేశ్వరంపై ఎన్ని రోజులైన చర్చకు సిద్ధం
- 650 పేజీల నివేదికపై ప్రతి అక్షరానికి సమాధానం చెప్తాను
- అరగంట కాదు.. రెండు గంటల సమయం కావాలి
- ఎరువులు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారు
- నిష్పక్షపాక్షికంగా కమిషన్ విచారణ జరిగిందా లేదా
- రాజకీయంగా కాంగ్రెస్ కథ నడిపిస్తోంది
- నిబంధనలు అనుసరించలేదని మేం కోర్టు కు వెళ్లాం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారా..? సర్కస్ కంపెనీ నీ నడుపుతున్నారా?
- స్థానిక సంస్థల ఎన్నికల వేళ మాపై బుదరజల్లే ప్రయత్నం చేస్తున్నారు



కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ జరిగింది. 650 పేజీల ఘోష్ కమిషన్ రిపోర్టును సభలో చర్చకు పెట్టిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. గత బీఆర్?ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని ఆరోపించారు. దీనికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీరుపారుదల శాఖ మంత్రి, ఆర్థిక మంత్రులు బాధ్యత వహించాలని అన్నారు.

మిగతాద్ది 2 లో

## 650 పేజీల కమిషన్ రిపోర్టుపై..
# ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తా: హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి
జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టుపై మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల ముందు..మాపై బురద జల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని అన్నారు.కాళేశ్వరం పై ఘోష్ కమిషన్ తమకు చట్టబద్ధంగా నోటీసులు ఇవ్వలేదని.. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ 8B కింద మాకు నోటీసులు ఇవ్వకుండా రిపోర్టును ఏకపక్షంగా ఇచ్చిందని ఆరోపించారు హరీషరావు. 8B ప్రకారం నోటీసులు ఇవ్వని ఏ కమిషన్ నివేదిక నిలబడలేదని.. గతంలో జరిగిన కొన్ని కమిషన్ల రిపోర్టులను హరీష్ రావు వివరించారు.

కాళేశ్వరంపై 650 పేజీల జస్టిష్ ఘోష్ కమిషన్ రిపోర్టుపై సమాధానం ఇవ్వాలంటే అరగంట సమయం సరిపోదు.. కనీసం రెండు గంటల సమయం కావాలని హరీష్ రావు స్పీకర్ ను కోరారు. దీనికి కాంగ్రెస్ సభ్యులు ఒప్పుకోలేదు.

ఎరువులు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతుంటే.. వరదలు వచ్చి పంట నష్టం, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పక్కదోవ పట్టించేందుకు కాళేశ్వరం పై చర్చకు పెట్టిందని.. ఎరువులు, వరదలపై సభలో చర్చకు అనుమతివ్వాలని హరీష్ రావు స్పీకర్ కోరారు. అయితే కాళేశ్వరం కమిషన్ పై చర్చ సందర్భంలో ఆ విషయంపైనే మాట్లాడాలని స్పీకర్ నిరాకరించారు.

కాళేశ్వరంపై ఎన్ని రోజులైనా చర్చకు సిద్ధం.. నిష్పక్షపాతంగా కమిషన్ విచారణ జరిగిందా లేదా తేలాలి.. చట్టబద్ధంగా కమిషన్ విచారణ జరగలేదు కాబట్టే మేం కోర్టు వెళ్లాం అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రాజకీయంగా కాంగ్రెస్ కథ నడిపిస్తోంది.. కోర్టులో వాదనలు ఉన్నాయని ఆదరాబాదరాగా అసెంబ్లీలో రిపోర్టు ఉంచారు..ఆదివారం హడావుడిగా చర్చ అంటేనే కుట్ర అని అర్థం అవుతోందని విమర్శించారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ 8B కింద మాకు నోటీసులు ఇవ్వలేదు.. నిబంధనలు అనుసరించలేదనే మేం కోర్టు వెళ్లామన్నారు హరీష్ రావు.

## కామారెడ్డి ని ఆదుకునేందుకు సినీ పరిశ్రమ ముందుకు రావాలి: విజయశాంతి

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ లో 8 మంది ఎంపీలు ,ఎమ్మెల్యేలను గెలిపిస్తే బీజేపీ ఏం చేస్తుందని ప్రశ్నించారు . ప్రజలు కష్టాల్లో బీజేపీ నేతలు ఏం చేస్తున్నారు.? బీజేపీకి అసలు సిగ్గు ఉందా? అని మండిపడ్డారు. కామారెడ్డికి కేంద్రం భారీ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కామారెడ్డి ఎమ్మెల్యే ఎక్కడా కనిపించడం లేదన్నారు.

### ఎమ్మెల్యే వ్యాఖ్యలు బాధాకరం

కామారెడ్డికి ఈ స్థాయి కష్టం వస్తుందని ఊహించలేదన్నారు అద్దంకి దయాకర్ . క్లౌడ్ బరస్ట్ ఉత్తర తెలంగాణ కు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి కామారెడ్డి ప్రజలను దోషులుగా చూస్తున్నారని.. ఆయన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. కేంద్రాన్ని 10 వేల కోట్ల వరద సహాయం అడిగామని.. కేంద్రం ఇవ్వకున్నా కామారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కామారెడ్డి వరదల్లో ఉంటే బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందన్నారు. నష్టంపై కమిటి అంచనా వేసి విపత్తు అంశం శాసనసభ,మండలిలో చర్చిస్తామని చెప్పారు అద్దంకి దయాకర్. ముఖ్యమంత్రిని కలిసి కామారెడ్డి బాధను విన్నవిస్తామన్నారు. కామారెడ్డి ఎల్లారెడ్డి, జుక్కల్ ప్రాంతాలను కూడా సందర్శిస్తామని చెప్పారు.ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు తెలంగాణలో 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం జరగ్గా.. కామారెడ్డి జిల్లాలో దాదాపు 77 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అత్యధికంగా వరి, పత్తి, ఇతర పంటలు నష్టపోయాయని తెలిపింది.

## అబద్ధపు వ్యాఖ్యలతో హరీశ్‌రావు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు



మొదటిపేజీ తరువాయి
ప్రాజెక్టు కట్టుకోవాలని 2009లో కేంద్ర ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావు మొత్తం వ్యవస్థల్ని తప్పుదోవపట్టించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పేజీ నెంబరు 98లో పేర్కొంది. వాస్తవాలను బయటపెట్టారనే జస్టిస్ ఘోష్ కమిషన్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. ఏ విచారణ కావాలో చెప్పకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. తప్పుడు సమాచారాన్ని హరీశ్‌రావు పదే పదే చెబుతున్నారు. ఆయన వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలి. నీళ్లు అందుబాటులో ఉన్నాయని 2009, 2014లో లేఖలు రాశారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు ఉన్నాయని చెప్పినా మీరెందుకు వినలేదు. మహారాష్ట్రతో చర్చ జరిగింది ప్రాజెక్టు ఎత్తు గురించే. ముంపు ప్రాంతం తగ్గుతుందనే ఎత్తు తగ్గించుకోవాలని మహారాష్ట్ర కోరింది. తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు దోచుకునేందుకే ఇలా చేశారు. కేసీఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దుశార కలిగిందేమో. మేడిగడ్డ వద్దే కట్టాలని అప్పటికే కేసీఆర్, హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్నారు" అని సీఎం అన్నారు. కేంద్ర మంత్రి ఉమా భారతి రాసిన లేఖలో మొదటి పేజీ మాత్రమే చదివారు.. 3వ పేజీ చదవకుండా సీఎం రేవంత్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించారని హరీశ్‌రావు విమర్శించారు.

## మంత్రి నారా లోకేశ్‌కు అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి
అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్‌కు అరుదైన గౌరవం దక్కింది. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్(ఎస్‌వీపీ)లో భాగస్వామ్యం కావాలని కోరుతూ ఆస్ట్రేలియన్ హైకమిషన్ ఆయనకు ఆహ్వాన లేఖ పంపింది. ఏపీలో మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధిని ప్రశంసించింది. ప్రస్తుత ప్రధాని మోదీ కూడా 2001లో ఎస్‌వీపీలో భాగస్వామ్యం అయ్యారని వెల్లడించింది.

# అలా చేయకపోతే వారికి రేషన్ కట్ చేస్తామని అధికారుల హెచ్చరిక..!

తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున నిత్యావసర వస్తువులు అందించనున్నారు. ఇదివరకే జూన్ నెలలో మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయినందున.. మళ్లీ సెప్టెంబరు నుంచి సరఫరా షురూ అవుతోంది.అయితే.. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సదుపాయం తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఈ అంశంపై జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన రిలీజ్ చేశారు. అందులోని వివరాల ప్రకారం.. జిల్లాలో 5.37 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు 18.65 లక్షల లబ్ధిదారులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఈ-కేవైసీ ప్రక్రియను




13.19 లక్షల మంది మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన వారు సెప్టెంబర్ నెల లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలను (ఐదు సంవత్సరాల లోపు) ఈ ప్రక్రియ నుండి మినహాయించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎటువంటి ప్రయాణం అవసరం లేకుండా, తమ సమీప రేషన్ షాప్ నుండే బయోమెట్రిక్ ఆధారంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించనట్లు స్పష్టం చేశారు.ఈ కేవైసీ చేయడం ద్వారా నకిలీ లబ్ధిదారులని గుర్తించి తొలగించడం, నిజమైన అర్హులకు న్యాయం చేయగలమని అధికారులు చెబుతున్నారు. అలాగే రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించవచ్చని చెప్పారు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ఆధారంగా స్టోర్ చేసే డేటా ద్వారా భవిష్యత్తులో రేషన్‌తో పాటు ఇతర పథకాల ప్రయోజనాలు సులభంగా అందించవచ్చని వివరించారు. ఈ-కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ సౌకర్యం నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరలోనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# సర్కార్ బడి పిల్లలకు తీపి కబురు.. ఇక వారానికి 3సార్లు రాగిజావ! రేపట్నుంచే ప్రారంభం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారుల ఆరోగ్యాలకు భరోసా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ మరో శుభవార్త చెప్పింది. సెప్టెంబర్ 1 (సోమవారం) నుంచే రాగిజావ పథకం మళ్లీ ప్రారంభం కానుంది. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఉదయం నుంచి ఆకలి తీర్చుకోడమే కాకుండా, ఆరోగ్యానికి తోడు న్యూట్రిషన్ కూడా పొందేలా ఈ పథకాన్ని సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు దాదాపు 18 లక్షల పిల్లలకు ఈ జావ అందుతుంది. బడుల్లో మధ్యాహ్న భోజనానికి తోడు, వారానికి మూడు రోజులు కోడిగుడ్డు, మరో మూడు రోజులు రాగిజావ అందించనున్నారు.ఈ కార్యక్రమానికి వెన్నుదన్నుగా నిలుస్తోంది శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్. రాగి



పౌడర్, బెల్లం సరఫరా చేస్తూ, బడిలో వడ్డించే ప్రతి గ్లాస్ జావకి ఖర్చు భరించేందుకు ముందుకు వస్తోంది. ప్రభుత్వ%-%ట్రస్ట్ భాగస్వామ్యంతో ఏటా సుమారు రూ.35 కోట్ల వ్యయం అవుతుంది. అందులో 60% ట్రస్ట్ భరిస్తే, మిగతా భాగం ప్రభుత్వ నిధుల నుంచి వస్తుంది. రాగిజావ తయారు చేసి పిల్లల చేతికి అందించే స్వయంసహాయక సంఘాలకు అదనంగా రాగిజావ వండినందుకు గాను.. ప్రతి గ్లాస్‌కీ రూ.25 పైసల చొప్పున చెల్లించనున్నారు. సెప్టెంబర్ 1 నుంచే ఈ పథకం ప్రారంభం కానుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాగి జావ అందించడం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఏముంది? 665 పేజీల రిపోర్ట్‌లో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏం తేల్చింది?

కాళేశ్వరం నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. ఈ ప్రాజెక్టులో లోపాలున్నాయని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చింది. ప్లానింగ్, డిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని నివేదికలో వెల్లడించింది. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా నిర్మాణం జరిగిందని. మెయింటెనెన్స్ లేకపోవడం వల్లే మూడు బ్యారేజీలలో భారీగా డ్యామేజ్ జరిగిందని తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా బ్యారేజీ నిర్మాణాలకు బడ్జెట్ విడుదల అయిందని ఘోష్ కమిషన్ అభిప్రాయపడింది.సరైన ప్రణాళిక లేకుండా మేడిగడ్డ నిర్మాణం చేపట్టారంది కమిషన్. మేడిగడ్డ నిర్మాణం కోసం నిపుణుల కమిటీ సిఫార్సు చేయకపోయినా అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాలతో మేడిగడ్డ నిర్మాణం జరిగిందని తేల్చింది కమిటీ. సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇతర అంశాలపై కేబినెట్ అప్రూవల్ తీసుకోకపోవడం నిబంధనలకు విరుద్ధమే అవుతుందని తెలిపింది. భూగర్భ పరిస్థితులు దృష్టిలో పెట్టుకోలేదని తెలిపింది. భద్రతా ప్రమాణాలను పాటించలేదని ఘోష్ నివేదిక తేల్చింది. పనుల పర్యవేక్షణలో లోపాలున్నాయని వెల్లడించింది.బ్యారేజీల నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ సరిగ్గా లేదని నివేదికలో తెలిపింది పీసీఘోష్ కమిషన్. ప్రాజెక్ట్ నిర్మాణం అంచనాలు పెంచి ప్రజా ధనం దుర్వినియోగం చేశారంది కమిషన్. ప్రాజెక్టు ఖర్చు 38 వేల 500 కోట్ల నుంచి 1.10 లక్షల కోట్లకు పెరిగిందని వివరించింది కమిటీ. పెరిగిన అంచనాలకు ఆధారాలు లేవని స్పష్టం చేసింది. వేల కోట్లు ఖర్చయినా ప్రజలకు పూర్తిస్థాయిలో లాభం




జరగలేదని తెలిపింది పీసీ ఘోష్ కమిషన్ కేంద్ర జల సంఘం సూచనలు పట్టించుకోలేదని కమిషన్ తెలిపింది. వాప్కోస్ రిపోర్ట్‌కు ముందే ప్రాజెక్టును నిర్మించారంది. నీటిపారుదల అధికారులు బాధ్యత నుంచి తప్పించుకున్నారంది. ఇంజినీర్లు భద్రతా అంశాలు తెలియదని ఒప్పుకున్నారని తెలిపింది. ఖర్చులు - పనుల మధ్య భారీ తేడాలు కనిపిస్తున్నాయని తెలిపింది. ఫౌండేషన్ బలహీనత వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని వివరించింది. అన్నారం బ్యారేజీకి నాసిరకం కాంక్రీటు వాడారని తెలిపింది. సుందిళ్ల భద్రతా పరీక్షలు లేకుండా పనులు పూర్తి చేశారని నివేదికలో వెల్లడించింది. రాజకీయ జోక్యం, పరిపాలనా నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్ట్ దెబ్బతిన్నట్టు వివరించింది బాధ్యులపై చర్యల విషయంలో ఎలాంటి సిఫారసులు చేయలేదు కమిషన్. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే దర్యాప్తు చేశాయని తెలిపింది కమిషన్. NDSA తుది నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని వివరించింది కమిషన్.

# చిన్న వెంకన్న ఆలయంలో కార్యనిర్వహణాధికారి నిర్లక్ష్య ధోరణి?

మొదటిపేజీ తరువాయి
కేసును భీమడోలు కోర్టులో వేయడం జరిగింది, భక్తులు గ్రామస్తులు ఈ విధంగా స్వామివారి సొమ్ము లక్షల రూపాయలు పోతుంటే ఆలయ కార్యనిర్వాహణాధికారి భారీ ముడుపులు పుచ్చుకోవడం వల్లే దేవాలయంలో జరిగే దొంగతనాలను దోపిడీలను గాలికి వదిలేశారు అని ఆరోపణలు వస్తున్నాయి, దేవస్థానంలో జరిగే దొంగతనాలకు దోపిడీలకు ప్రధాన సూత్రధారిపై దేవాదాయ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తే ఇక్కడి ఉన్నతాధికారులు కార్యనిర్వాహణాధికారి విచారణ పేరుతో కాలయాపన చేయడం జరుగుతుంది, ఏదేమైనా చిన్న వెంకన్న ఆలయంలో పనిచేసే అధికారులపై ఉన్నతాధికారులపై దేవాదాయ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని భక్తులు గ్రామస్తులు కోరుతున్నారు, ఈ ఆలయంలోనే మూడు నెలల క్రితం గ్రంథాలయంలో పనిచేసే ఉద్యోగిని శ్రీమతి లక్ష్మీనరసమ్మ, డార్మెటరీ సిబ్బంది తాళం పోగొడితే ఆ తాళం పోగొట్టిన విషయం దాచిపెట్టి గ్రంథాలయం మరో ఉద్యోగి విజయ్ కుమార్ వద్ద ఉన్న తాళం ఉన్నతాధికారులు అడిగితే ఇవ్వలేదని వంకచూపి ఒత్తిడి చేసి విజయ్ కుమార్ వద్ద తన డ్యూటీ నిమిత్తం గా ఉన్న తాళమును నమ్మకంగా తీసుకుని విజయ్ కుమార్ ను తాత్కాలికంగా సస్పెండ్ చేసి సదురు దేవాలయం కార్యనిర్వణాధికారి కక్ష సాధింపు కు పాల్పడడం జరిగింది, దేవస్థానం అన్ని విభాగాల్లో కూడా కొత్త కొత్త వారు విధులు నిర్వహించడం కనీస విద్యార్హత వారికి లేకపోయినా వారికి డ్యూటీలను నియమించడం జరుగుతుంది, సి ఆర్ ఓ ఆఫీసులో లక్షలాది రూపాయలు పోయిన గాలికి వదిలేసిన ఉన్నతాధికారులు ఒక తాళం గురించి చిన్న ఉద్యోగి మీద కక్ష సాధింపులు సాధించారని కొంతమంది ఉద్యోగస్తులు తెలియపరుస్తున్నారు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కార్య నిర్వహణా ధికారి వెనకుండి ఒక అర్చక అయ్యగారు చక్రం తిప్పుతున్నాడు అని మరికొన్ని ఆరోపణలు మరిన్ని వివరాలతో రెండో భాగం మీ జన సముద్రంలో.

# బాలల కదలికలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం

**●చెడు అలవాట్లకు వ్యసనమైతే ముందుగా నష్టపోయేది మీరే**

**●జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష**




ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 01

ప్రజాస్వామ్యంలో జరుగుతున్న చెడు వ్యసనాలలో ఎక్కువగా మైనర్ బాలులే ఉంటున్నారు అని జన్నారం ఎస్సై జి అనూష తెలిపారు. వారికి తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పక అవసరమని జన్నారం మండల ఎస్సై గొల్లపల్లి అనుష అన్నారు. ఇటీవల చదువుకుంటున్న బాలులు
ఏడో తరగతిలో చెడు తిరుగుళ్లు అలవాటుపడి. ఇంటర్ పూర్తయ్యే నాటికి పెద్ద దుర్మార్గుడిల మారుతున్నారు.అంటూ అన్నారు. ఇటీవల జరిగినటువంటి సంఘటనలో . ఒక మైనర్ బాలుడు తన స్నేహితుడితో కలిసి ఏపీలోని విశాఖపట్నం ఏజెన్సీకి వెళ్లి గంజాయి తీసుకొస్తూ పట్టుబడ్డారూ. అప్పటి వరకు తమ పిల్లలు బుద్ధిమంతులని భావించిన తల్లిదండ్రులు వారి కన్న పేగు ఒక్కసారిగా తల్లడిల్లి పోయింది. తాజాగా హైదరాబాద్ కూకట్ పల్లి సంగీత్ నగర్ లో పదేళ్ల బాలిక హత్య కేసులో నిందితుడు పదో తరగతి విద్యార్థి అని తెలియగానే పోలీసులు ఉలిక్కి పడ్డారు. రాష్ట్రంలో పలు కేసుల్లో పట్టుబడుతున్న జాబితాలో జువెనెల్స్ (బాల నేరస్తులు) ఉండటం ఆందోళన కలిగిస్తోంది. అమ్మాయిలను వేదిస్తూ షీ టీమ్స్ కు చిక్కుతున్న వారిలో పది శాతం మంది మైనర్లే ఉంటున్నారు. అని వీరిలో ఎక్కువ మంది తల్లిదండ్రుల పర్యవేక్షణ కరువైన వారే.. పిల్లల పెంపకంలో లోపాలు భవిష్యత్తులో వారిని దారి తప్పేలా చేస్తాయి. రోజూలోకొంతసేపైనా నాణ్యమైన సమయాన్ని వారికి కేటాయించి పిల్లలను సరిగ్గా దిద్దుకోవచ్చు అని ఆమె అన్నారు.

### ఎందుకిలా మారుతున్నారంటే..

పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఖర్చులు పెరుగు తున్నాయి. అదనపు ఆదాయం కోసం తల్లితండ్రులు ఇద్దరు
గ్రామాల్లో మౌలిక వసతులు కొరకు ఇద్దరు శ్రమించాల్సిందే. ఉదయం వెళ్లి సాయంత్రం ఇల్లు చేరుతున్న దంపతులు ఒత్తిడి మూలంగా పిల్లల పై పూర్తి స్తాయి దృష్టి సారించలేకపోతున్నారు. కుటుంబ కలహాలు, ఆలుమగల మధ్య మనస్పర్థలు తలెత్తినప్పుడు వాటి ప్రభావం పిల్లలపై చూపుతుందని మనస్తత్వ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంటూ ఎస్ఐ అనుష తెలిపారు. ఇంటివల్ల జరిగిన కూకట్పల్లి బాలిక హత్య కేసులో బాలుడి తల్లి ఓ ల్యాబ్లో పనిచేస్తోంది. తండ్రి కిరాణా దుకాణం నడిపి నష్టం రావడంతో మానేశాడు. అతను మద్యానికి అలవాటు పడ్డట్టు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఎదిగే వయసులో పిల్లలు సెల్ ఫోన్లో ఏం చూస్తున్నారు అనేది తల్లి తండ్రులు గమనించ లేకపోయారు.
తరచూ పాఠశాలకు గైర్హాజరు అవుతుంటే ప్రశ్నించ లేకపోయారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిషేధిత సిగరెట్ల కు అలవాటు పడిన 80 మంది పిల్లల్ని ఇటీవలే గుర్తించారు. వీరంతా తల్లిదండ్రులు తమ పిల్లలకు యూపీ ఐడి ఖాతాల ద్వారా నగదును బదిలీ చేశారు. వేలల్లో, డబ్బులు పంపుతున్నా చూసి చూడనట్లు వదిలేశారు. పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినప్పుడు తమ పిల్లలు అమాయకులని, తప్పంతా పోలీసులదే అన్నట్లుగా మాట్లాడారట. అసభ్య వీడియోలు డౌన్లోడ్ చేయడం, స్నేహితులకు షేర్ చేస్తున్న వారిలో 14-19 ఏళ్ల వయసు వారే ఎక్కువగా ఉంటున్నారు.
పిల్లలేంచేస్తున్నారో దృష్టి సారించండి.. పిల్లలపై నమ్మకం ఉండాల్సిందే. అయినా వారేం చేస్తున్నారో గమనించే బాధ్యత పూర్తిస్థాయిలో తల్లితండ్రులదే అని అంటున్నారు. పిల్లలను ఎక్కువ గారాబం చేస్తూ అడిగిందల్లా కొనివ్వడం ప్రమాదకరం. ఇంటి వాతావరణం కూడా పిల్లలపై ప్రభావం చూపుతుంది. తల్లిదండ్రులు, నిత్యం బాధపడుతుంటే వారు మానసిక ఒత్తిడికి గురవుతారు. దాన్నుంచి బయట పడేందుకు పిల్లలు ఇతర మార్గాలు వెతుక్కుంటారు. అంటు ఆడపిల్లలయితే ప్రేమ చూపేవారికి ఆకర్షితులై వారికి దగ్గర అవుతారు. ఇంటర్ నెట్లో పిల్లలు ఏం చూస్తున్నారో గమనించాలని, అలాగే ఇటీవల కొత్తగా వచ్చిన యాప్ల ద్వారా పిల్లల ఫోన్లను తల్లిదండ్రులు తమ నియంత్రణ లోకి తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.అంటూ స్థానిక జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

# రైల్వే అండర్ పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలి





**●స్థల పరిశీలన,అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం**

**●ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.31)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ లో రైల్వే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ తో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజు జరిగిన స్థల పరిశీలన మరియు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాజీ మండలాధ్యక్షులు పిట్టల అశోక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని దీన్ని వెంటనే నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ కాలనీ వద్ద ఉన్న రైల్వే గేటు వద్ద గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుందని,రంగాపురం బ్రిడ్జ్ పై నుండి వెళితే చుట్టూ తిరిగి మూడు కిలోమీటర్ల ప్రయాణించవలసి వస్తుందని వారు అన్నారు.స్టేషన్ రోడ్ లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.వృద్ధులు ముఖ్యంగా మహిళలు,విద్యార్థులు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఉపయోగించుకోలేకపోతున్నారని వారు అన్నారు.ప్రజల అవస్థలు దృష్టిలో పెట్టుకొని రైల్వే అండర్ పాస్ నిర్మాణ అనుమతులు వెంటనే ఇవ్వాలని,నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేయడం జరిగిందని,ప్రజల భాగస్వామ్యం కొరకు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,త్వరలోనే సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని వారి సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అమృతం శివకుమార్,దేవరకొండ శ్రీనివాస్,కట్ట నరేష్,దవాడి బాలయ్య,కాట్రోత్ శివ,పంజాల మహేష్ గౌడ్,పొట్ట శ్రీనివాస్,గోరుకంటి శివ కుమార్,వేముల శ్రీకాంత్,టీ.లక్ష్మీనారాయణ,సిహెచ్ నాగరాజు,పేరబోయిన నరేష్ యాదవ్,తూర్పాటి నరసింహ,ఎండి సద్దాం,బోయిన్ కృష్ణ,పిట్టల విజయ్,కుశంగల రాము,మరి శ్రీకాంత్,సోమ శ్రీనివాస్ రెడ్డి,జాడ సంతోష్,తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,రాము శర్మ,రాంపల్లి కుమార్,జంగయ్య,పాండు చారి,శేషంక్,రాంపల్లి శివ,నాని తదితరులు పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ లో సేవాదళ్ కు ఘనమైన చరిత్ర"

**●రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతం**

**●బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ (బి జె ఆర్).......**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఘనమైన చరిత్ర ఉందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేంతవరకు సేవాదళ్ నిరంతరం పోరాడుతుందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆలీండియా సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ , రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశానుసారం సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ అధ్వర్యంలో ఆగష్టు మాసం చివరి ఆదివారం సందర్భంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని సీతానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ అభివృద్ధికి ముందుండి పని చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి వాడలో జెండా ఆవిష్కరణలు కావిస్తూ,హర్ గావ్,హర్ గల్లీ నినాదంతో సేవాదళ్ ముందుకెళుతుందని అదే స్ఫూర్తితో భారత స్వాతంత్రం కోసం బ్రిటిష్ పై పోరాటం చేసి దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశ సమగ్రత ఐక్యతను కాపాడడానికి ప్రాణాలు అర్పించినారని, అలాంటి కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయడానికి దేశంలో ఉన్న సేవాదళ్ ముఖ్య ఉద్దేశ్యమని, దేశంలో ఉన్న సేవాదళ్ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఓటు చోరీకి బీహార్ లో స్పందన చూసి బిజెపి వాళ్లు దాడి





చేయడం అమానుషం కావున మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొనే రోజులు ముందు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రూ"500లకే గ్యాస్, ఉచిత బస్, ఇందిరమ్మ ఇల్లు, రైతులరుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పది లక్షల ఆరోగ్య భీమా, ఆరోగ్య అనేక సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ఇంటింటికి తెలియజేయుటలో ప్రతి సేవాదళ్ కాంగ్రెస్ కార్యకర్త ముందుండి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదాళ్ అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్, మండల బ్లాక్ సేవల అధ్యక్షులు బత్తిని జితేందర, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కవిత, ఉడుత రమేష్, గోపే శివ, చేగూరి అమరేందర్, సిరిపంగ ప్రశాంత్, కానుగుంట్ల శశి, సాయి, కార్తీక్ వేషాల ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ లో 42% రిజర్వేషన్ అమలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గానికి చిత్రపటాలకు పాలు పూలతో అభిషేకాలు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:







యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ 42%బీసీ రిజర్వేషన్ ఆమోదిస్తూ ఎన్నికల కమిషన్ కు పంపియ్యడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి వాకిటి శ్రీహరి గారి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలు పూలతో అభిషేకాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి దేశంలో బడుగు బలహీన వర్గాలు ప్రజలు రాజకీయంగా విద్యాపరంగా ప్రభుత్వ ఉద్యోగాలలో వాళ్ల జనాభా ప్రకారం వాళ్లకు రిజర్వేషన్ ఇవ్వాలని 2023 ఎన్నికల కామారెడ్డి ప్రచార సభలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 42% బి సి రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు బీసీల పక్షపాతిగా వ్యవహరిస్తూ నేడు నిర్వహించిన రాష్ట్ర కేబినెట్ లో పాత రిజర్వేషన్లు రద్దు చేస్తూ 42% రిజర్వేషన్ ఆమోదిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపడం హర్షనీయమని అన్నారు ఇది బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా స్పష్టమైన సామాజపరమైన అంశం అని రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కావు, కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి కోసం రిజర్వేషన్లను ఆపేయాలని ఆలోచనతో కుల మతపరమైన విద్వేషాలు సృష్టిస్తున్నాయని అన్నారు మొదట నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటూ ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్ పార్టీ 42% అమలు చేసి తీరుతదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులుగొర్రెటంకల శివశంకర్ పడిగెల ప్రదీప్ విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులుమాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి ఓబిసి జిల్లా అధ్యక్షులు కొత్త బాల్రాజ్ బీసీ సంఘాల జిల్లా అధ్యక్షులుకొత్తనరసింహస్వామి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ టౌన్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్ రజక సంఘం నాయకులు సిరికొండ శివకుమార్ సిసెల్ రాష్ట్ర కార్యదర్శి పులిగిల్ల బాలయ్య అమానతుల్ల షాది ఖానా చైర్మన్ ఎజాస్ సాదం బాలమల్లేష్ ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్ విశ్వబ్రాహ్మణ సంగం కానుగంటి ప్రేమ్ కుమార్ జిల్లా మేర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మరికుక్కల శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు కోట స్వామి సాల్వేర్ ఉపేందర్ రాజేష్ టౌన్ సెక్రటరీ సేవాదళ్ ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ కాలియా నాగరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మొయినాబాద్ మండలం లో రోడ్ల దుస్థితి

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం శ్రీరామ్ నగర్ జనసముద్రం న్యూస్ ( ఆగస్ట్ 31)




శ్రీరామ్నగర్ నుండి మొయినాబాద్ వెళ్లే రోడ్డు మార్గం చాలా దారుణంగా మారింది చినుకు పడితే చాలు గుంతలు గుంతలుగా మరి మండలం కి రాకపోకలకు తెగ ఇబ్బందులు బడుతునం అని అంటున్నారు స్థానిక గ్రామస్థులు. వర్షాకాలంలో పగలు టైమ్ లో ఎలాగో వేలి వస్తున గాని నైట్ లో మాత్రం చాలా భయంకరంగా మారింది అని వెళ్ళడమే మానేశం. అని అంటూనా గ్రామస్థులు ఇది ఇపుడు కాదు గత 12 సంవత్సరాల నుంచి ఎన్నో అవస్థలు పడుతునం అంటూనా గ్రామస్తులు.
గ్రామస్తుడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు
మానుక ప్రవీణ్ శ్రీరామ్ నగర్ వాసి ఈ రోడ్డు చాలా బాగాలేదు మేము మండలం కి వెళ్లాలి అన పట్నం వెల్ల లీ అనా అది ఒకటే రూట్ మా గ్రామం నుండి ఒక హాస్పిటల్ కి వెళ్లాలి అన చాలా ఇబ్బందులు పడుతునం ఈ రోడ్డు బాగా చేస్తే మా గ్రామం కి రాకపోకలకు చాలా బాగా ఉంటది అని కోరుకుంటున్నాం

# గజానన యూత్ ఆధ్వర్యంలో గణపతి హెూమం

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.31)



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి రోడ్ లో గణపతి నవరాత్రుల సందర్భంగా గజానన యూత్ ఆధ్వర్యంలో గణపతి హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎం.డి అక్బర్,యూత్ సభ్యులు పాముకుంట్ల రామానుజులు,ఉదయ్ కిరణ్,ఉషాకిరణ్,నరహరి,బసవరాజ్,సాయి రామ్,చందు,యశ్వంత్ రెడ్డి,సాయి గిరి,రాహుల్,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

**అఖిల భారత ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.31)



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ఏకలవ్య జయంతి సందర్భంగా అఖిలభారత ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు దేవరాయ మల్లయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,బీబీనగర్ మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,ఎంపిటిసిలు పంజాల వెంకటేష్ గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,పంజాల వెంకటేష్ గౌడ్,పిట్టల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పలంచి శ్రీకాంత్,పంజాల సదానంద్ గౌడ్,ఎరుకల సంఘం నాయకులు దేవరాయ బాలరాజ్,అంగడి లక్ష్మణ్,కూతాడి సారయ్య,కవాడి లక్ష్మయ్య,దేవరాయ రవీందర్,దేవరాయ నరసింహ,కవాడి నాగరాజు,కవాడి ఉపేందర్,మానుపాటి బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# పీర్యా నాయక్ కుటుంబానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ

- సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం-భరాస గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ సురేష్
- పేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా సమ్మి గౌడ్ సేవలు మరువలేనివి: సుభద్ర
- అనంతరం పీర్యా నాయక్ కుటుంబానికి 1క్వింటా బియ్యం15 కిలోల మంచి నూనె దీప అందజేత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 31**

మహబూబాబాద్ జిల్లా
కేసముద్రం మండలం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండా కి చెందిన గుగులోత్ పీర్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా పీర్యా నాయక్ భార్య బిచ్చాలి, కుమారుడు రాము, కుమార్తెలు సుజాత, సునీత,సంగీతల ను పరామర్శించి పీర్యా నాయక్ పవిత్ర ఆత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెపారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం,15 కేజీల మంచి నూనె పీపా అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా భరాస గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ... కేసముద్రం మండలం లో ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం,ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా సుభద్ర మాట్లాడుతూ... సమ్మి గౌడ్ ప్రతి పేద ఇంటికి కొడుకుగా ప్రతి బిడ్డకు అన్నగా, ఏది ఆశించకుండా తాను చేస్తున్న సేవలు మరువలేని అని అన్నారు.. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గోపాల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుగులోత్ హనుమ,వాంకుడోత్ రమేష్,వాంకుడోత్ భీమా నాయక్, వాంకుడోత్ రాజా, పార్వతి,గుగులోత్ రవీందర్,నరేష్,శంకర్, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు..

# ఇంటింటికి భగవద్గీత గ్రంథం ప్రచారం

- త్రైత సిద్ధాంత భగవద్గీతనే దైవ మార్గానికి మార్గదర్శనం
- ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు.



**జనసముద్రం న్యూస్ 01 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం జిల్లుల గ్రామానికి చెందిన శ్రీరామోజీ సతీష్ చారి మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ, సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంథాలను ఇంటింటికి దైవ జ్ఞాన ప్రచారం చేయడం జరిగింది. అనంతరం కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంలోని శ్లోకాలను వచనాలను ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని అన్నారు. దైవ జ్ఞాన విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్నాయని ప్రజలందరూ దైవ జ్ఞానం గ్రంథాలను చదివి ఆచరణలో తెచ్చుకొని దైవ సన్నిధి మోక్షం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు సభ్యులు బాణాల రవీందర్ రెడ్డి, సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, రాంబాబు, రామస్వామి, రాహుల్, సిద్ధార్థ్, సంతోష్, నక్షత్ర, శ్రీదేవి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక,

# ఎస్.కెజహంగీర్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. కే జహంగీర్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందగా వారి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు దేవునూరి బాలయ్య ప్రమాదశతో యాక్సిడెంట్ గురై కాలు విరిగినదున అందజేసిన భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. భువనగిరి జిల్లా మరియు గ్రామ యువకులు, కార్యకర్తలు కలిసి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు డాక్టర్. ర్యాకల శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామ తాజా, మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బిఆర్ఎస్ నాయకులు ఓరిగంటి రమేష్ గౌడ్, ఓరిగంటి వేణు గౌడ్ మరియు గ్రామ మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ పలువురు నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్:31**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనలు జారీ చేశారు జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున వారి సౌకర్యార్థం నియోజకవర్గాల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు
కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు కావున జిల్లా ప్రజలందరూ తమ నియోజకవర్గ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు

## వల్బాపూర్ రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హవనం.

**జనసముద్రం న్యూస్ 01 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో రామ్ సేన యూత్ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్ష్మీ గణపతి హవనం నిర్వహించడం జరిగింది విగ్నేశ్వర స్వామి అనుగ్రహం ప్రజలపై ఉండాలని లోక కళ్యాణం కొరకు గ్రామ సుభిక్షం కొరకు విగ్నేశ్వర స్వామి సన్నిధిలో లక్ష్మీ గణపతి హవనం కార్యక్రమాన్ని శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి వేదమంత్రాలు తో ఘనంగా రామ్ సేన యూత్ దంపతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణపతి విగ్రహ ధాత అంబాల రాహుల్ దీప దంపతులు సభ్యులు చరణ్,తిరుమల్, సామ్రాట్, లక్కీ విజయ్, తరుణ్, ఠాగూర్, రాఖీ, సిద్ధూ,సుదర్శన్,అభిలాష్,రాంబాబు,భిక్షపతి,నారాయణ, బాబు, వేణుగోపాల్, శేఖర్ దీప, సౌందర్య, ఎల్లమ్మ, కోమల, సంపూర్ణ, నవ్య, సుమ, మౌనిక, కల, ఇంద్ర, ప్రణీత, లచ్చవ్వ, ఖుషి, స్నేహిత, శ్రీజ కాలనీవాసులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొని హెూమ కార్యక్రమాన్ని చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి హెూమ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డోర్నకల్ పిఎస్ నూతన ఎస్‌హెచ్‌ఓగా సీఐ చంద్రమౌళి బాధ్యతల స్వీకరణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 31**




మహబూబాబాద్ జిల్లా లో జరిగిన బదిలీల్లో భాగంగా డోర్నకల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా సీఐ చంద్రమౌళి నియమితులై శనివారం బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు.ఎస్పీ చంద్రమౌళి కి శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రజలతో మరింత మెరుగైన పరస్పర సంబంధాలు కలిగి ఉండాలని,పోలీస్ విధుల్లో నైతికత, పారదర్శకత లని,
కేసులపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు.అలాగే డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందితో సమన్వయం చేస్తూ ముందుండాలని ఎస్పీ సూచించారు.

# కేకేఆర్ పుట్టినరోజు సందర్భంగా సహృదయ అనాధాశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ.

యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఉడుత కార్తీక్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**




కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నగారి జన్మదినం సందర్భంగా రాయగిరిలోని సహృదయపండ్లు బ్రెడ్లు అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఉడుత కార్తీక్ ,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పసునాది ఎలేందర్ , యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాశం నవీన్ నాయకులు చేయడం జరిగింది.

# ఇసుక లారీలతో ఇబ్బంది పడుతున్న జనం..

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, ఆగస్టు 31:**



వెంకటాపురం మండలంలో ఇసుక లారీల రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై లారీలను నిర్లక్ష్యంగా నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్లు అతివేగంగా, కొంతమంది మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తోందని గ్రామస్థులు ఆరోపించారు. అంతేకాకుండా, ఇసుక లోడింగ్ కోసం రోడ్లపైనే లారీలను వరుసగా నిలపడం వల్ల అంబులెన్సులు సైతం సమయానికి గమ్యస్థానానికి చేరుకోలేని దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, లారీ రాకపోకలను క్రమబద్ధీకరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ విగ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన టి ఆర్ ఆర్ ఎస్ అధ్యక్షులు హింగే భాస్కర్.**

**జనసముద్రం న్యూస్ 01 సెప్టెంబర్ 2025**

ఎల్కతుర్తి మండలం
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో నవ శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూరారం గ్రామంలో వినాయక మండపంలో ఆదివారం సాయంత్రం పూజలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ల అధ్యక్షులు హింగే భాస్కర్ పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలపై విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు పూజా అనంతరం గ్రామస్తులతో భక్తిశ్రద్ధలతో భజన ఆటపాటలతో ఎంతో వైభవంగా కోలాటాలతో పాల్గొనడం జరిగింది. అలాగే నవశక్తి యూత్ అసోసియేషన్ యూత్ నాయకులు ఏకత్వంగా కలిసి హింగే భాస్కర్ కు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అసోసియేషన్ యూత్ నాయకులు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నందుకు భాస్కర్ చాలా అభినందించారు. తద్వారా గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిద్దు రావు, ఆనంద్, ప్రశాంత్, తిరుమల్, గణేష్, పవన్ కళ్యాణ్, దినేష్ రావు, రాజు చారి, విష్ణు, అజయ్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# చరిత్రను పేకలించేతే కఠిన చర్యలు తప్పవు.

-జిల్లా పురావస్తు శాఖ అధికారులు.
-పురాతన శాసనాలు ,విగ్రహ కళా సంపద పరిరక్షణ ప్రజలందరి బాధ్యత.
-శాసనాలు, విగ్రహాలు ధ్వంసం పట్ల ధ్వజమెత్తిన గ్రామస్తులు
-తాసిల్దార్ కు శాసనాలు, పురాతనమైన విగ్రహలను పరిరక్షించాలని వినతిని ఇస్తామన్న పురావస్తు శాఖ.
-సంఘటన స్థలంలో సందర్శించిన రెవెన్యూ అధికారులు.



**కుందుర్పి, ఆగస్టు 01 జన సముద్రం.**
మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసిన అతి పురాతన శాసనాలు కానీ దేవత మూర్తి విగ్రహాల కళా సంపదను ఎవరైనా పలువురు వ్యక్తులు చరిత్రను పెకలిస్తున్నారని, అలాంటి వారిపై పైన కఠిన చర్యలు తప్పవని పురావస్తు శాఖ జిల్లా అధికారులు శనివారం పాత్రికేయునితో చరవాణిలో వ్యాఖ్యానిస్తూ ఘాటుగా హెచ్చరించారు. తద్వారా ఈ విషయం పైన జిల్లాపూరవస్తు శాఖ అధికారులు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని త్వరలో సమర్పిస్తామని, ఆ శాఖ అధికారుల ఆదేశాలు మేరకు చరిత్రను పెకలించేవారు పై చర్యలు తీసుకుంటాంని తెలిపారు. విగ్రహాలు, శాసనాలు, ధ్వంసం చేయడం పట్ల గ్రామస్తులు గ్రామ పెద్దలు సంఘటన స్థలం శుక్రవారం సందర్శించి పరిశీలించి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామంలో సత్యసాయి ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద పిల్ల గుండ్లు కాలనీలో మారెప్ప అనే వ్యక్తి అతని స్వార్థం కోసం చరిత్రను తెలియజేసే శాసనాలు విగ్రహాలకు ధ్వంసం చేయడం పట్ల గ్రామ పెద్దలు, సాగునీటి సంఘం అధ్యక్షుడు, పి, రామమూర్తి, ఆ గ్రామ సర్పంచ్ భర్త,కె, రామమూర్తి, టిడిపి , టౌన్ కన్వీనర్, రంగనాథ్, టిడిపి నాయకులు,బసప్ప, శ్రీరాములు, ఏఎస్ఐ, రమేష్, తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో వెలిసిన పురాతన శాసనాలు, విగ్రహాల కళా సంపదలు కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ప్రజలుపైన బాధ్యత ఉందన్నారు. అదేవిధంగా లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక భాగంలో అలనాటి రాజుల ఏలబడిలో నిర్మించిన కోట బురుజులను సైతం వ్యక్తులు ధ్వంసం చేశారని ఆ గ్రామస్తులు పోలీసులుకు తెలిపారు. మొన్న కోటలో వెలిసిన చరిత్ర వివరించే శాసనాలను ధ్వంసం చేసి గ్రామ చివరకు తరలించారని తరలించారని, ఘటన మరొక మునిపే నిన్న కోట బురజులను ధ్వంసం చేశారని, నేడు పిల్లగుండ్ల కాలనీలో వ్యక్తి ఇతని స్వార్థం కోసం ఇంటి నిర్మాణం కోసం చరిత్రను పెకలించడం తగదని వారు మండిపడ్డారు. భవిష్యత్తులో చరిత్రను ఎవరైనా పెకలించినచో వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ ,గ్రామ పెద్దలు, ఏఎస్ఐ, రమేష్ అధికారి ఘాటుగా హెచ్చరించారు.శనివారం సంఘటన స్థలం తాసిల్దార్ ఓబులేసు విఆర్ఓ రెవెన్యూ అధికారులు సందర్శించి పరిశీలించినట్టు సమాచారం తెలిసింది. జైనుల కాలంలో నిర్మించిన మహావీర, తీర్థంకర్లు విగ్రహాల రాతి గుండ్ల సముదాయంకు నాలుదిశలో పరిరక్షణ చర్యలు తీసుకుని, ప్రభుత్వ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో పురాత శాసనాలు, విగ్రహాల ధ్వంసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించే సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులకు సూచించారు. నీకు ఎవరు అనుమతి తీసుకోకుండా వీటిని తొలగించే అధికారం ఎవరిచ్చారు అని గ్రామస్తులు మారెప్పతో కాసేపు మాటలు వాగ్వివాదంకు దిగారు. ఇకమీదట చరిత్రను తెలియజేసే శాసనాలు కానీ విగ్రహాలు కానీ ధ్వంసం చేయనని, ఇలాంటి తప్పిదాలు మరోసారి చేయనని మీరు క్షమించాలని అభ్యర్థించినట్టు ఆయన కోరారు. గ్రామ చివరకు తరలించిన రాళ్ళను తిరిగి యథా స్థానంలోకి చేరవేస్తానని మారెప్ప తెలియజేయగా గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, గ్రామ యువకులు శాంతించి గ్రామస్తులు వెను తిరిగారు.

# 20 ఏళ్ల నాటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు .

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 31 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం రాళ్ల కుంట గ్రామపంచాయతీ సత్తన్న గూడెం గ్రామంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్మశాన వాటిక లేదని గ్రామస్తులందరూ ఎన్నికల ప్రచార సమయంలో శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు కి విన్నవించగా ఎన్నికల అనంతరం మీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తానని హామీ ఇచ్చారు.ఇందులో భాగంగా స్థానిక పార్టీ నాయకులు ,గ్రామ పెద్దలు సర్పంచ్ కోటగిరి రమాదేవి సోదరుడు తాండ్ర కృష్ణ ప్రసాద్ నీ ఒప్పించి కొంత స్థలాన్ని బీసీ స్మశాన వాటిక కు ఇవ్వాల్సినదిగా ఎమ్మెల్యే వారుని కోరారు మానవతా దృక్పథంతో గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం తన సొంత భూమిలో 5 సెంట్ల భూమిని గ్రామపంచాయతీ వారి పేరున రిజిస్టర్ చేయించి ఆ భూమిని బిసి సామాజిక వర్గ, హిందూస్మశాన వాటికకు ఉపయోగించాలని వారు కోరారు ఇంతటి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన కృష్ణ ప్రసాద్ ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.
20 ఏళ్ల నుంచి ఉన్న సమస్యను పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కి గ్రామంలోని నాయకులు, బీసీ సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా జరిగిన గణేష్ విగ్రహం ఊరేగింపు, నిమజ్జనం







**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగష్టు 31**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ఊరేగింపు అనంతరం నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢీజే పాటలతో, యువకుల, మహిళల, చిన్నారుల కేరింతలు , డాన్స్ లతో గణేషుని విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. పులిహోర, పాయసం ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ, నలబోతుల రవి, రాయంకుల వెంకట్రావు (డీలర్), రాయంకుల హనుమంతరావు,రాయంకుల బాబు, కిరణ్, నలబోతుల అంజి, నలబోతుల చిన్న కనకయ్య, నలబోతుల పూర్ణయ్య, మాదరబోయిన తిరుపతయ్య, శెట్టి శ్రీను, సుబ్బయ్య, వీరయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ వాసులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

### శ్రీ పశుపతినాథ్ దేవస్థానం వల్లభాపురం నవయువసేన యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ 01 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**





ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో నవయువసేన యూత్ ఆధ్వర్యంలో శ్రీ విగ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి స్వామివారి సన్నిధిలో కండువాలు కప్పుకొని ఆలయమునకు వచ్చినటు వంటి భక్తులందరికీ గ్రామస్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం(అన్నదానం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు నవ యువసేన యూత్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజా కార్యక్రమం నిర్వహించి తదుపరి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు నవ యువసేన యూత్ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలి...

మాజీ ఎమ్మెల్యే గడిగోడు శ్రీకాంత్



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**
లక్కిరెడ్డిపల్లె మండలం చౌటపల్లెలో వినాయకుడి నిమ్మజ్జన ఊరేగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు.లక్కిరెడ్డిపల్లె మండలం చౌటపల్లెలో ఆదివారం నిర్వహించిన వినాయకుడి నిమ్మజ్జన ఊరేగింపు సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో మహిళల కోలాటాలు, యువత ఉత్సాహాల నడుమ శ్రీకాంత్ రెడ్డికి గ్రామ ప్రజానీకం విశేష స్వాగతం పలికింది. తీర్థ ప్రసాదాలు అందించి గ్రామస్తులు,యువత శ్రీకాంత్ రెడ్డి ని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడు విశ్వశాంతికి ప్రతీక అని అన్నారు. గణనాధుని కరుణతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖంగా, సంక్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, ఎంపిటీసీలు జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, పార్టీ శ్రేణులు శిద్దారెడ్డి, మహేష్, అంజి, గంగరాజ్, బాబ్జాన్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్, ఆగష్టు 31**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 14వ వార్డులో గల దుర్గమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయకునికి పూజా కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మాచర్ల టీడీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్,మాచర్ల, ఆగష్టు 31**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యు కాలనీలోని 7వ వార్డ్ నందు ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం లో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, నర్రా గురువారెడ్డి మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, 7వ వార్డు వాసులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి బయలు దేరిన గణేష్ మహరాజ్

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగష్టు 31**





మూడు రోజుల పాటు పూజలు అందుకొన్న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గణేషుడు ఆదివారం నిమజ్జనానికి తరలి వెళ్ళటం జరిగింది. గ్రామంలోని రజక యూత్ (టీడీపీ,జనసేన) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడు ని పురవీధుల్లో ఢీజే పాటలతో యువకుల మహిళల చిన్నారుల కేరింతలు డాన్స్ లతో ఎంతో ఘనంగా ఊరేగించారు. అనంతరం అడిగొప్పల వద్ద గల పెద్ద కాలువలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా తయారు చేసిన పులిహోర, పాయసం ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముష్టిపల్లి బాబు, ముష్టిపల్లి వెంకటేష్, వీరయ్య, శేషగిరి, గురవయ్య, బయారపు లక్ష్మణ్ రావు, బయారపు తిరుపతయ్య, అంతయ్య, అశోక్ మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్,మాచర్ల, ఆగష్టు 31**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీనివాస్ మహల్ పక్కన గల అన్నపూర్ణ టవర్స్ నందు ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, నర్రా గురువారెడ్డి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెంచుగారిపల్లెలో ఘనంగా వినాయక నిమజ్జనం

**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ ఆగస్టు 31**



ఒంటిమిట్ట మండలం చెంచు గారి పల్లెలో ఆదివారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. ఐదు రోజులు పాటు జరిగిన వినాయక వేడుకలు ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఐదు రోజులపాటు వేదమంత్రాల మధ్య ప్రజలు ఉభయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రెండు రోజులు పాటు అన్నదానాలు నిర్వహించారు. ఆదివారం పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా భక్తుల కోలహాల మధ్య సిద్ధవటం తీసుకెళ్లి పెన్నా నదిలో నిమజ్జనం చేశారు

## రాములోని దర్శించుకున్న ఎమ్మెల్సీ కళ్యాణి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 31:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రాముని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆదివారం దర్శించుకున్నారు ఆమెకు టి టీ డి అధికారులు అర్చకులు ఆలయం మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై కోదండ రాముని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు

# ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 229వ వారం నిత్య పూలమాల కార్యక్రమం





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.31)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 229వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున కోనే మాధవి (అధ్యక్షురాలు, మహిళా మోర్చా,బి జె పి,ఘట్కేసర్ మున్సిపాలిటీ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కొలంబియా యూనివర్సిటీలో చదివిన అందరిలో విద్యార్థుల్లో డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ రే అగ్రగణ్యుడు అని యూనివర్సిటీ ప్రకటించింది అని తెలియజేసారు.అందుకు చిహ్నంగా అంబెడ్కర్ విగ్రహం కొలంబియా యూనివర్సిటీలో పెట్టడం జరిగింది అని చెప్పారు.అంబెడ్కర్ 18 డిగ్రీస్ చేసారు.అందుకే అయన ప్రపంచ మేధావి అయ్యారు అని తెలియజేసారు.చదువుకుంటేనే జ్ఞానం వస్తది,జ్ఞానం వస్తే మన హక్కుల మనం తెలుసుకొని వాటి కోసం పోరాడుతామని చెప్పారు.ప్రపంచంలో అత్యంత విగ్రహాలు బాబాసాహెబ్ అంబెడ్కర్ విగ్రహాలు అని చెప్పారు.అలాగే చదువుకోవాలని కోరిక ఉన్న ప్రతిఒక్కరికి మనం కూడా తోడుపడి చదువు చేపించి జ్ఞానవంతులుగా తాయారు చేసి,జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు.అందరూ కూడా అంబెడ్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు.ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్(ఆధ్యక్షులు,అంబేద్కర్ యువజన సంఘం),కట్కూరి నర్సింగరావు(ఆద్యక్షులు,గంగపుత్ర సంఘం),మమతా శర్మ,బండారి రాందాస్ (అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్ల్యూఎస్ కాలనీ),కె సత్యం,ఎరిటం శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి,అంబేద్కర్ యువజన సంఘం),చల్లాపురం నారాయణ,బి సురేష్ గౌడ్,ఇ జగదీష్,ఎస్ కృష్ణం రాజు,లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.31)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి పలు వార్డులో ప్రతిష్టించిన వినాయక మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,నాయకులు సారా శ్రీనివాస్ గౌడ్,గోదా గణేష్ యాదవ్,కడుపొల్ల రాజు,రమేష్ యాదవ్,వివిధ హొదాలో ఉన్న నాయకులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో వినాయక మండపాల సందర్శించిన తుంగతుర్తి రవి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.31)**
జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్‌వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా సాగాలి.యువత కూడా అభివృద్ధి పదంలో నడవాలని,పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు,యూత్ సభ్యులు,సంఘ ప్రతినిధులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్ లో ఉన్న నీళ్ళతో ఇంకెన్ని రోజులు ఇబ్బందులు పడాలి

- అధికారులు ప్రజాప్రతినిధులు జిల్లాలో ఉన్నట్టా? లేనట్టా?
- -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి సూటి ప్రశ్న




**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.31)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ ఏయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే సర్వీస్ రోడ్ లో నిల్వ ఉన్న నీళ్లతో ఇంకెన్ని రోజులు ఇబ్బందులు పడాలని పరిష్కరించే అధికారులు,ప్రజాప్రతినిధులు జిల్లాలో ఉన్నట్టా? లేనట్టా? అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రశ్నించారు.ఆదివారం రోజున బీబీనగర్ లో సిపిఎం బీబీనగర్ పట్టణ కమిటీ పంజాల జంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఎయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వీస్ రోడ్ లో నీళ్లు నిలువ ఉండడంతో వాహనదారులకు,పాదాచారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అధికారులు గానీ టోల్ ప్లాజా యాజమాన్యం గాని,స్థానిక ఎమ్మెల్యే గాని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.నిత్యం వందలాది మంది రోగులు అదేవిధంగా సర్వీస్ రోడ్లు వెళ్లే ప్రయాణికులు అనేక అగచాట్లు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి ప్రత్యామ్నాయ చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.సర్వీస్ రోడ్డు అక్కడ డౌన్ కావడంతో నీళ్లు నిలుస్తున్నాయని,భవిష్యత్తులో కూడా చిన్న వర్షాలు పడ్డా నీళ్లు నిలిచే ప్రమాదం ఉన్నదని,దీనికి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు.బీబీనగర్ లో కెమికల్ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆందోళన చేసినప్పుడల్లా అధికారులు హడావిడి చేస్తున్నారు తప్ప,శాశ్వత పరిష్కారం చేయట్లేదని అన్నారు.సంబంధిత కెమికల్ పరిశ్రమల యాజమాన్యాలు ఈటీపీ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని జల కాలుష్యాన్ని అరికట్టాలని,వాయు కాలుష్యం లేని ఉత్పత్తిని కొనసాగించాలని అన్నారు.స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని లేదంటే పరిశ్రమలు ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,నాయకులు బండారు శ్రీరాములు,ఓవల్దాస్ హరికృష్ణ,కుక్కునూరు శ్రీనివాస్ రెడ్డి,కోవల్దాస్ కొండల్,కుమ్మరి రాజు,దండెబోయిన శ్రీశైలం,చెంచెల సురేందర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నాటి పూర్వ విద్యార్థులే నేటి పంతుళ్ళు






**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 సెప్టెంబర్**
చదివిన బడిలో ఉపాధ్యాయ కొలువుల నిర్వహణ.
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట (బాలురు)లో ఆనాటి పూర్వ విద్యార్థులే ఇప్పుడు ఉపాధ్యాయ కొలువులు నిర్వహిస్తున్నారు.
చదివిన బడిలో ఉపాధ్యాయ కొలువులు నిర్వహించడం ఆనందదాయకం అని ఉపాధ్యాయులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు.
ఉపాధ్యాయులు
రాం.రాజయ్య, బొడిగల సమ్మయ్య, కట్కూరి వెంకట్ రెడ్డి, కొలుగురి సంపత్, మ్యాకమళ్ళ శ్రీనివాస్, వట్టేపల్లి ప్రకాష్, సంతోష్ లు ఇదే జమ్మికుంట ఉన్నత పాఠశాల లో పాఠశాలలో చదువుకున్నారు. ఆనాటి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పదోన్నతి పై పాఠశాల కు రావడం విశేషంగా ఉంది.
ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాదం సురేష్ బాబుతో ఈ ఏడుగురు ఉపాధ్యాయులు విధులను నిర్వహించడం గమనార్హం.
ఎంతో గొప్ప చరిత్ర ఉన్న జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల లో ఈ ఏడుగురు ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కు పునాదిగా సేవలు అందించేందుకు సమాయత్తం అయినట్లు ఈసందర్భంగా తెలిపారు.
ఈ అష్టదిగ్గజ ఉపాధ్యాయ మేధావులు ఎల్లవేళలా
ఆ పాఠశాల పురోగతికి, విద్యార్థుల ఉన్నత శిఖరాలకు అందుబాటులో ఉండనున్నట్లు వెళ్ళడించారు.

# సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిది.

**సామాజిక వేత్త డాక్టర్ నీలం సంపత్**



**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:ఆగష్టు31:**
సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిదనీ, సమాజంలో పాత్రికేయవృత్తి కత్తి మీద సాము లాంటిదని ప్రముఖ సామాజిక వేత్త, రోడ్డు భద్రత సలహాదారు, ప్రముఖ పత్రికల ఎడిటోరియల్ వ్యాసకర్త డాక్టర్ నీలం సంపత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ' సమాజంలో మీడియా పాత్ర' అనే అంశంపై జర్నలిస్ట్ లకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెతికి,ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని వివరించారు.జర్నలిస్ట్ లు భయం లేకుండా ఎలాంటి సంకోచం లేకుండా వార్తలు రాయాలని సూచించారు. వృత్తి ధర్మాన్ని నిర్వహించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాలకులను, ప్రతిపక్షాలను ప్రజల మేలు కోసమే పని చేసేలా జర్నలిస్ట్ ల వార్తలు ఉండాలన్నారు. బెదిరింపులకు భయపడకుండా ప్రజల కోసం మీడియా నిలబడాలన్నారు. ఎన్నో మంది ఎన్నో రకాలుగా త్యాగం చేస్తేనే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని పలు ఉదాహరణలతో వివరించారు. మీడియా అనేది సామాజిక బాధ్యతలో భాగమని, సమాజాభివృద్ధి కోసం మీడియాకు భారత రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక స్థానాన్ని కల్పించారని గుర్తు చేశారు.అంతకుముందు డాక్టర్ నీలం సంపత్ ను జర్నలిస్ట్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి చీకటి తిరుపతి,ట్రెజరర్ సందీప్ కుమార్, పాత్రికేయులు లక్ష్మీ రాజం,అత్తె సుధాకర్, నంది తిరుపతి,గణవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నియమితులైన పెద్ద రెడ్డయ్య యాదవ్

**లక్కిరెడ్డిపల్లె మండల అన్ని ప్రాంతాల నుంచి అభినందనల వెల్లువ**





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**
లక్కిరెడ్డిపల్లి మండలం నుంచి ఏపీ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నియమితులైన త పెద్ద రెడ్డయ్య యాదవును ఆయన అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు బంధువులు శాలువాలు కప్పి దండలు వేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు రెడ్డి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి, మౌర్యా రెడ్డికి, మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డికి, మండల నాయకుడు యనమల మదన్ మోహన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలియజేశాడు నా పైన ఉంచినటువంటి నమ్మకానికి అదే విధంగా పనిచేసే పార్టీని ఇంకా బలోపేతం చేస్తానని తెలియజేశాడు కార్యకర్తల సమస్యలను తన సమస్యలుగా భావించి వారికి న్యాయం చేయిస్తానని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె మానవతా నెలవారి సమావేశం

**విలువలు కలిగిన వ్యక్తుల సమూహమే మానవత**

**పెద్ద రెడ్డయ్య యాదవ్ నీ సన్మానించిన మానవతా సభ్యులు**





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**
మానవతా నెలవారీ సమావేశం అధ్యక్షుడు టి ఉమాపతి రెడ్డి అధ్యక్షతన జరిగినది.విలువలు కలిగిన వ్యక్తుల సమూహమే మానవత అని మానవత ఛైర్మెన్ ఏ.ఎస్.బాలసుబ్రమణ్యం, కేంద్రకమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్,అధ్యక్షులు టి.ఉమాపతి రెడ్డిలు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక నలంద విద్యానికేతన్ పాఠశాలలో మానవత నెలవారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత సేవా సంస్థ యొక్క అవసరం ఎంతైనా ఉందన్నారు.
ముఖ్యంగా నైతి విలువలపై పాఠశాలల్లో చేస్తున్న అవగాహన కార్యక్రమాలు,కష్టంలో ఉన్నవారిని ఆదుకోవడం,ఉత్తమ ప్రమాణాలు సాధిస్తూ ఆర్థికంగా వెనుక బడిన వారిని ఆదుకోవడం,లాంటి సేవలు ఎన్నో చేస్తూ ఒక మంచి సమాజం కోసం పాటుపడుతున్న సంస్థ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అని కొనియాడారు.అనంతరం జిల్లా కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ గవర్నింగ్ బాడీ సభ్యులు,మండల సభ్యులు అందరూ చిత్తశుద్ధితో సెప్టెంబర్ రెండవ వారం లోపల సభ్యత్వాలు పూర్తిచేసి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు.
ఏపీ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నియమితులైన యర్రగోళ్ల. పెద్ద రెడ్డయ్య యాదవ్ ని మానవతా సభ్యులు అందరూ కలిసి దుస్సాలువ, పూలదండతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టి ఉమాపతి రెడ్డి, చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం, కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ ఉపాధ్యక్షుడు పక్కీరయ్య,కార్యదర్శి వీరనాగిరెడ్డి, డైరెక్టర్స్ కృష్ణచైతన్యారెడ్డి, శ్రీరాములు, రాముడు,విజయభాస్కర్, ఆంజనేయులు.రామాంజనేయులు, మానవతా సభ్యులు కృష్ణ,కొండయ్య, వేణు, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.